# ఉపాధి కూలీలతో మాట్లాడిన ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు



**ధర్పల్లి, ఏప్రిల్ 17 ( ఆంధ్రప్రభ)**

ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో సర్కారు బడిలో పిల్లలను నాణ్యమైన విద్య లభిస్తుందని రేకులపల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి అంకం నరేష్ అన్నారు రేకులపల్లి తండా సంబంధించి ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశానికి వెళ్లి వారితో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నాయని మీ పిల్లల్ని ప్రభుత్వ బడికి పంపిస్తే మంచి కార్పొరేట్ విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు అలాగే ప్రతి ఒక విద్యార్థికి ప్రభుత్వ విద్య అందేలా లెక్చరర్స్ ప్రత్యేక చొరవ చూపడం విద్యార్థులు ఉన్నత విద్యను నేర్చుకోవాలని ప్రభుత్వ విద్యతో పాటు ప్రభుత్వ ఫలాలు సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలించిన సబ్ కలెక్టర్



విద్యార్థుల పరీక్ష వ్రాసే విధానాన్ని పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో

**బోధన్, ఏప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ)**

ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్య లను పరీక్షించారు. పంట ఖుర్ద్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు రాసిన పరీక్షలు పరిశీలించారు.విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చదువు పట్ల శ్రద్ధ వహించాలని ఎట్టి పరిస్థితుల్లో చదువును నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులలో నైపుణ్యాలను మరింత మెరుగు పరచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

# న్యాయవాదిపై దాడిని ఖండించిన ఆర్మూర్ బార్ అసోసియేషన్




**ఆర్మూర్ క్రైం, ఏప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ)**

సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది మంతాపురం కిషోర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్ మాట్లాడుతూ.... న్యాయవాదులపై దాడులు రోజురోజుకు పెరగడమే కాకుండా హత్యలు సైతం జరుగుతున్నాయని.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి న్యాయ వాదులకు రక్షణ కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, కోశాధికారి చైతన్య,కృష్ణ పండిత్, ఎంకే నరేందర్, ఆర్కే సురేష్, సేరియల జగన్ , కృష్ణంరాజు, తెడ్డు నర్సయ్య,రాములు,విప్లవ్ కిరణ్, ఖాందేశ్ సంగీత, షిండే, వెంకటేష్, దాస్,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టాలి

**– బోధన్ సిడిపిఓ దారోజు పద్మ**

**బోధన్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ)**

పిల్లలకు ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టాలని బోధన్ సిడిపిఓ దారోజు పద్మ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలో ఆచన్ పల్లి సెక్టార్ పరిధిలోని పాండుఫారం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ దారోజు పద్మ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ ఎదుగుదలకు 1000 రోజులు బంగారు రోజులుగా పరిగణించడం జరుగుతుందన్నారు. అందువల్ల తల్లులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశుభ్రతను పాటించడంతో పాటు పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలనే పట్టాలని




అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆమె స్పష్టం చేశారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు పప్పు దినుసులు అధికంగా ఉపయోగించాలని ఆమె కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు, తల్లుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాలకు హాజరు కావాలన్నారు. పోషక లోపం ఉన్న పిల్లలను సైతం కేంద్రాలలో మెరుగైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని అందువల్ల అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ పద్మ కోరారు. పోషణ పక్వాడాలో భాగంగా అంగన్వాడి టీచర్లు నిర్వహించిన కార్యక్రమంపై సిడిపిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నందిని, ఉప వైద్యాధికారిణి డాక్టర్ సమత, సీహెచ్వో అంజలి, ప్రమీల, సావిత్రి, అంగన్వాడి టీచర్లు విజయ, రేణుక, శ్రీలక్ష్మి, సరిత, మహమ్మదీ బేగం, భాగ్యలక్ష్మి, అనసూయ, గంగా సాగర్, ప్రజ్ఞతో పాటు చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# ఉచితంగా హోమియోపతి మందుల పంపిణీ

**నిజామాబాద్ సాంస్కృతికం, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ)**

రోటరీ క్లబ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉచితంగా హెూమియోపతి మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నిత్యం అధిక ఉష్ణోగ్రత పెరగడంతో జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి డాక్టర్ పద్మజాకులకర్ణి, డాక్టర్ అనంత్ కులకర్ణి ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి నారాయణ, రోటరీ క్లబ్ జెన్స్ అధ్యక్షులు పద్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండలు ఈ సంవత్సరం అధికంగా ఉండడంతో ప్రజలు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పడుతున్నారని, ఎండ తాకిడికి అపస్మారక పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అధిక ఉష్ణోగ్రత తీవ్రతను అధిగమించేందుకు ట్రాఫిక్ సిబ్బందికి మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ పద్మజాకులకర్ణి, డాక్టర్ అనంత కులకర్ణి పేర్కొన్నారు. ముందుచూపుతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో తాము హెూమియోపతి మందుల వాడకాన్ని ఉచితంగా పంపిణీ చేస్తూ సన్ స్ట్రోక్ బారిన పడకుండా ఉండేందుకు సుమారు 150 మంది పోలీస్ సిబ్బందికి మందుల పంపిణీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. సమాజసేవ దృక్పథంగా గత 28 సంవత్సరాలుగా



ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకొని తమ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ జేమ్స్ వారికి డాక్టర్లకు ట్రాఫిక్ ఏసిపి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మెంబర్స్ రంజిత్ సింగ్ ఠాకూర్, సూర్య ప్రకాష్, బంగారి వీరబ్రహ్మం, గంజి రమేష్, వేముల చక్రధర్, తదితరలు పాల్గొన్నారు.

# ఎస్సై సునిల్‌కు సన్మానం

**కోటగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ)**

ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై సునీల్ కు కోటగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, ఉపాధ్యక్షుడు కృష్ణ, సభ్యులు రాము, హనుమంత రావు, సైదయ్య, రాములు, నవీన్,సాయిలు ఉన్నారు.



సన్మానించిన దృశ్యం

# మానసిక వికలాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

**నిజామాబాద్ సాంస్కృతికం, ఏప్రిల్ 17 ,(ఆంధ్రప్రభ)**

మానసిక వికలాంగుల అన్ని రంగా ల్లో రాణిస్తున్నా రని స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్ధయ్య తెలిపారు. గురువారం స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాల అందుల ప్రత్యేక పాఠశాలల పిల్లల తల్లిదండ్రులకు పిల్లల తల్లిదండ్రులకు సమావేశము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. .వారి సహకారంతో 275 మంది దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందిస్తున్నామని ఆయన తెలిపారు. మానసిక దివ్యంగుల కోసం కేంద్ర ప్రభుత్వం నిరామయ హెల్త్ ఇన్సూ రెన్స్ పాలసీని ప్రవేశపెట్టిందని దీని ద్వారా మానసిక వికలాంగులు వారి చికిత్స కొరకు హెచ్చించిన వ్యయాన్ని తిరిగి పొందవచ్చునని తెలిపారు. అదేవిధంగా అంధుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక రంగంలో ఆటల పోటీల్లో, సైన్స్ ప్రదర్శనలో మంచి ప్రతిభ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్ర యొక్క విద్యాశాఖ ద్వారా అంధుల పాఠ శాల గుర్తింపు పొందిందని ఆయ న తెలిపారు. ఈ కార్యక్ర మంలో మానసిక వికలాంగుల పిల్లల తల్లిదండ్రులు అంధుల పాఠశాల పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందులో ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠ శాల ప్రిన్సిపల్ రాజేశ్వరి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమీషనర్‌కు పదోన్నతి

**భీంగల్ టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ)**

భీంగల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్‌కు పదోన్నతి లభించింది. ఈనెల 16న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 31 మంది మున్సిపల్ కమీషనర్లకు గ్రేడ్ 3నుండి గ్రేడ్ 2కు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. బాసర మల్టీ జోన్ వన్‌లో పదోన్నతి పొందిన వారిలో 11మంది ఉన్నారు. 11మందిలో భీంగల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ ఒకరు. జీవో నంబర్ 214 ద్వారా ప్రభుత్వం మున్సిపల్ అడ్మిస్ట్రే షన్ శాఖ ద్వార ఉత్తర్వులు వెల్లడించడం జరిగింది. స్థానిక అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త బ్రేకర్‌ను ప్రారంభించిన డి ఈ



**నిజామాబాద్ రూరల్ ఎప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ)**

రూరల్ మండలంలోని కొత్త పేట్ సబ్ స్టేషన్‌లో డిచ్‌పల్లి డి ఈ రమేష్ కొత్త బ్రేకర్ ను ప్రారంభించారు, వినియోగ దారుల సేవలో ఇండస్ట్రీస్‌లకు కొత్త బ్రేకర్ లను ఏర్పాటు చేయజం జరిగిందని, గతంలో ఇండస్ట్రీస్‌కు, గృహాలకు ఒకే బ్రేకర్ ఉండేదని, విద్యుత్తు వినియోగదారులకు, నిరంతరం విద్యుత్ సరఫరాకు ప్రత్యేకంగా రైస్ మిల్లుల కు కొత్త బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, డి ఈ, బాలేష్ కుమార్, ఏఈ శంకర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు,

## పాస్ పోర్టు పోయినది

**నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన ఎడ్ల బాలకిషన్, తండ్రి పేరు ఎడ్ల రాజన్నకి చెందిన పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు (నెం: k1850992) పాత ఇంటి నుంచి ఇంటి సామాన్లు మార్చే క్రమంలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయింది. ఎవరికైనా దొరికితే తిరిగి ఇవ్వగలరని మనవి. ఫోన్ నెంబర్ 934650102**


## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28 ఏప్రిల్ 2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942512669 | పాల్యంచ పి స్వామి |

ఏటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్